# మా కాలేజీ స్ట్రైక్




"స్ట్రైక్. అందరూ బయటికి వచ్చేయండి" అంటూ క్లాసులోకి వచ్చాడు మా క్లాసు రిప్రెజెంటేటివ్.

"ఎందుకూ?" అన్నాను నేను.

"తరవాత చెపుతా కాని బయటికి పదండి. లెక్చరర్స్ వచ్చేస్తున్నారు" అంటూ తొందర చేయడంతో అంతా క్లాసు బయటికి వచ్చేశాము.

లెక్చరర్స్ క్లాసులకు రావడానికి మేడ దిగుతున్నారు. మా క్లాసు రిప్రెజెంటేటివ్ మిగతా క్లాసులకు వెళ్ళి వాళ్ళ రిప్రెజెంటేటివ్స్‌తో మాట్లాడి వాళ్ళనుకూడా బయటికి పంపేశాడు. లెక్చరర్స్ వచ్చి క్లాసులలో కూర్చుని ఆశ్చర్యంతో బయటికి చూస్తున్నారు.

కాలేజీలో ఆర్ట్స్, సైన్స్ విద్యార్థులంతా చెట్లకింద గుమిగూడారు.

"ఏమిటీ విశేషం?" అని అడిగాను నా మిత్రునొకణ్ణి సమీపించి.

"ప్రిన్సిపల్ మన క్లాసు వాళ్ళను నలుగుర్ని సస్పెండు చేశారు" అన్నాడు నా మిత్రుడు.

"ఎందుకు?" అన్నాను.

"మంచినీళ్ళకుండ పగులగొట్టారట" అన్నా డాతడు.

"దానికే సస్పెండు చేయాలా?" అన్నాను నేను.

"నా కింతకంటె తెలియదు" అని అతను వెళ్ళిపోయాడు. నేను మరి నలుగురిని అడిగి అసలు విషయం సేకరించగలిగాను.

వేసవికాలం కావడంవల్ల మా కాలేజీలో మార్నింగ్ క్లాసులే జరుగుతున్నాయి. మొదటి మూడు పీరియడ్లు ఏడున్నర నుండి పది గంటల వరకు జరుగుతాయి. తరవాత పదిహేను నిమిషాలు ఇంటర్‌వెల్. మరల పన్నెండు వరకు రెండు పీరియడ్లు జరుగుతాయి.

ఆ రోజు ఇంటర్‌వెల్‌లో మా క్లాసు విద్యార్థులు నలుగురు పేపరు చదువుదామని లైబ్రరీ రీడింగ్‌రూముకి వెళ్ళారు. ఆ రూములో ఒక మూల ఒక కుండ, రెండు గ్లాసులు ఉన్నాయి. ఆ నలుగురు మంచినీళ్ళు తాగటానికని కుండ దగ్గరకు వెళ్ళారట. మంచినీళ్ళు తాగడం అయింది. కుండకూడా (ఏ విధంగానో నాకు తెలియలేదు) పగిలిందట. అది చూసిన ప్యూను ఒకడు ఆ దుర్వార్త ప్రిన్సిపల్‌కు చేరవేశాడట.

ఆ వార్త విన్న ప్రిన్సిపల్‌కు కోపం వచ్చి, వాళ్ళను పిలుచుకు రమ్మని ప్యూన్ను పంపారట.

ప్రిన్సిపల్ మిమ్మల్ని రమ్మంటున్నా రని చెప్పేసరికి ఆ విద్యార్థులు ప్యూను

ఎకు చిరెత్తింది. పస్తాంలో ముష్టి యుద్ధాలు ప్రారంభమయ్యాయి. పార్లమెంటులోని ఫర్నిచర్ అంతా నాశనమయింది. చివరకు ప్రెసిడెంట్ నిక్సన్, రష్యా వెళ్ళి ఒప్పందాలు చేసుకుని, మరిన్ని సంతకాలు అయ్యాక స్వదేశం తిరిగి రావడం జరిగింది.

ఒప్పందం ప్రకారం అమెరికా అయిదు వేల కోట్ల డాలర్ల ఋణంగా ఇవ్వడానికి, అయిదు పెర్సెంటు వడ్డీ రేటుతో అయిదు ప్రణాళికల కాలంలో తీర్చడానికి నిర్ణయం జరిగింది.

రష్యా పదిహేను సూపర్‌సానిక్ ప్లేన్లు, పది టాంకులు, పదివేల గన్నులు, ఇతర మందుసామగ్రి ఇవ్వడానికి అంగీకరించింది.

రాష్ట్రాలకు ఆయుధసహాయం కేంద్రం నుంచి బాగా అందుతూంది. రేడియోలో ఎంత గురి చూసి కొట్టినా ఒక్కడూ చావడం లేదని వార్తలు వస్తున్నాయి. పత్రికలలో రోజుకు పదిహేను మందికి తక్కువ కాకుండా చస్తున్నారని వారి విలేఖరుల ద్వారా అందిన వార్తలు ప్రచురించబడుతున్నాయి.

అన్ని దేశాల ప్రభుత్వాలు ఇదేరీతిగా వ్యవహరిస్తున్నాయని ప్రపంచ ప్రజలలో అభిప్రాయం ఏర్పడింది. మన దేశం నుంచి చదువుంకై వెళ్ళినవిద్యార్థులు ఇతర దేశాలలో ఉద్యమాన్ని ప్రారంభించి, పోషించారు. దానితో అన్ని దేశాలలోను అల్లర్లు ప్రారంభమయ్యాయి. అన్ని దేశాల ప్రెసిడెంటులు, ప్రధానులు— బుర్రలు పట్టుకుని కూర్చున్నారు.

రష్యాలో అల్లకల్లోలానికి కారణం అమెరికా అయి ఉంటుందని రష్యా వాళ్ళు అనుమానపడటం, అమెరికాలోని కల్లోలానికి రష్యాయే కారణభూతమని అమెరికా అభిప్రాయపడడం జరిగింది. అమెరికా, రష్యాలు ఆయుధ ఉత్పత్తి ప్రారంభించి, తమ మిత్ర దేశాలతో సమావేశాలు ప్రారంభించాయి.

ఇంతలో మన దేశంలో మా కాలేజీలో విద్యార్థులు సమ్మె విరమించడం మంచిదని, అనవసరంగా ఎకడమిక్ ఇయర్ పాడవుతుందని భావించి, సమ్మె విరమిస్తున్నట్లు మా ప్రిన్సిపల్‌కు నోటీసు పంపారు. ప్రిన్సిపల్ అమితానందంతో మా కాలేజీ విద్యార్థులందరినీ ప్రశంసించారు.

మా కాలేజీ విద్యార్థులు సమ్మె విరమించినట్లు పత్రికలలోనూ, రేడియోలోనూ వార్తలు వచ్చాయి. అన్ని కాలేజీల విద్యార్థులూ క్లాసులకు అటెండ్ అవుతున్నారని, అటెండ్ అయ్యే విద్యార్థుల సంఖ్య నూటపదిహేను పెర్సెంటు ఉంటుందని రేడియోలో వార్తలలో చెప్పడం జరుగుతూంది. కాలేజీ ఆవరణలో పడుకోవడానికి వచ్చిన వారిని కూడా లెక్కించడం జరిగి ఉంటుందని నే అనుకున్నాను. రాష్ట్రంలో అన్ని కాలేజీ విద్యార్థులు సమ్మె విరమించి క్లాసులకు వెళ్ళడం ప్రారంభించారు. పత్రికలలో వచ్చిన వార్తలు చూసి ఇతర రాష్ట్రాల విద్యార్థులు సమ్మె విరమించారు. రెండు సంవత్సరాలలో పి. ఆర్. పి. దళాల్ని, సైన్యాన్ని ఉపసంహరించడం జరుగుతుందని అధికార వార్తను రేడియో ప్రకటించింది.

రష్యా, అమెరికాలు యుద్ధానికి దిగితే ప్రపంచయుద్ధం తప్పదని ఏ కూటమికీ చెందని దేశాలు నిర్ణయించి, యుద్ధ పరిస్థితులు కల్పించవద్దని ఆ దేశాలకు విజ్ఞప్తి చేశాయి. చివరికి అంతర్జాతీయ సమావేశం ఏర్పాటు చేయబడింది. అమెరికా, రష్యాలు ఒక ఒప్పందానికి వచ్చాయి. ఆ ఒప్పందం ప్రకారం ఒక దేశం విషయాలలో మరొక దేశం జోక్యం కల్పించుకోకూడదని, అప్పటి వరకు ఉత్పత్తి చేసిన ఆయుధాలు సముద్రంలో పారవేయాలని నిశ్చయించుకున్నాయి.

మేము సమ్మె విరమించిన పదిహేను రోజులకు కేంద్ర ప్రభుత్వం దేశంలోని కల్లోలానికి కారణం దర్యాప్తు చేయవలసిందని రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది. రాష్ట్రప్రభుత్వం మా జిల్లా కలెక్టర్ని ఆదేశించగా, మా జిల్లా కలెక్టరు మా ప్రిన్సిపల్‌కు నోటీసు పంపారు. మా ప్రిన్సిపల్ లెక్చరర్స్‌ను సమావేశపరిచి, లెక్చరర్లలో ఫాల్టు లేదని, వారు తమ విధ్యుక్త ధర్మాన్ని నెరవేరుస్తున్నారని చెప్పి, విద్యార్థులలో అల్లరి చేసే వాళ్ళను మరునాడు తెలుపవలసిందిగా కోరారు.

విద్యార్థులందరూ వ్యక్తిగతంగా చాలా మంచివారని, ఎవరిమీదా తమకు దురభిప్రాయం లేదని, అందరూ కలిసి నప్పుడు ఏదో చిన్నతనంగా కొద్దిగా అల్లరి చేస్తారు తప్పితే మరేమీ లేదని లెక్చరర్స్ తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

చివరికి ఎవరిదీ తప్పు కాదని, కుండ చాలా పాతదవడం వల్ల రెండుగా విడిందని భావించబడింది. ప్రతి సంవత్సరం ఒక కొత్త కుండ ఏర్పాటుకి నిర్ణయం జరిగిందని, ప్రభుత్వం కాలేజీలకు ఎక్కువ గ్రాంటులు మంజూరు చేయడానికి అంగీకరించిందని, ప్రస్తుతం పగిలిన కుండ స్థానే కొత్త కుండను కాలేజీ ఫండ్సునుండి ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రిన్సిపల్ చెప్పడంతో మా కాలేజీ విద్యార్థులు అమితానందంతో మా కాలేజీ వెల్లనిప్పి విరగగొట్టేశారు. ★




రేజర్‌వల్ల కలిగే చర్మగాట్లు, సరిగా
తెగని రోమ మోడువల్ల అవమానం
భరించండి లేక...

ఎన్ ఫ్రెంచ్
హెయిర్ రిమూవర్ వాడి
చర్మాన్ని పట్టులా కోమలంగా
ఉంచుకోండి



క్షౌరమా?—అది కేవలం పురుషుల కోసం! క్షౌరం వల్ల చర్మం మీద గంట్లు పడటమే కాకుండా రోమములు దట్టంగా దుబ్బులా తిరిగి పెరుగుతాయి. ఎంత ఘోరం! దానికి బదులు కోమలాంగుల సుకుమారమైన పద్ధతిలో రోమములను క్రీముతో తీసి వేయండి. మృదువైన ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్‌ను రాయండి. కొంత సేపు ఆగండి, తరువాత దానిని అనవసరమైన రోమములతో సహా తుడిచి వేయండి. అది చర్మం అడుగున పని చేసి చర్మాన్ని వారాల తరబడి పట్టువలె—నున్నగా ఉంచుతుంది. ఎంత లావణ్యమైన పద్ధతి! మీ లాగానే!! కనుక క్షౌరాన్ని మానండి. ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్ వాడండి.




ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్
అనవసరమైన రోమముల నుండి
విముక్తికి వాంఛనీయమైన క్రీమ్
రెండు సైజులలో లభించును 40 గ్రా. & 78

Licensed user of TM : Geoffrey Manners & Co. Ltd.

126 HR 242 Tel